# నేలపై నెలరాజు

## అంగేరి బాలసుబ్రమ్మణ్యం

"ఏది ఏమైనాసరే ఈ ఆదివారం తెలుగు సినిమా చూసి తీరాల్సిందే" అని నిశ్చయించుకున్నాడు ముకుందరావు.

ముకుందరావు విజయవాడ నుంచి మద్రాసుకు ట్రాన్స్‌ఫర్ అయి ఆర్నెల్లవుతోంది. ఈ ఆర్నెల్లుగా ఒక్క తెలుగు సినిమా కూడా చూడకపోయేసరికి పిచ్చి పట్టేట్టుంది అతని పని.

సిటీలో ఒకటి రెండు థియేటర్స్‌లో రెగ్యులర్‌గా తెలుగు సినిమాలు ఆడుతూనే వున్నాయి. అయినా ఏంలాభం? ఆ టైమింగ్స్‌లో బయట ప్రపంచాన్ని చూడలేని దరిద్రపుకొట్టు ఉద్యోగం తనది – ఇలా రోజుకి కనీసం వంద సార్లయినా బాధపడిపోతూ వుంటాడు ముకుందరావు.

మొన్న లంచ్ టైమ్‌లో కొలీగ్ శంకరం మాటల మధ్య – ఇంటికి దగ్గరే వున్న మెయిన్ రోడ్ థియేటర్లో ఆదివారం తెలుగు సినిమా మార్నింగ్‌షో వేస్తున్నట్టు చెప్పినప్పుడు – మద్రాసుకు కృష్ణాజలాలు నచ్చినంతగా సంబరపడి పోయాడు ముకుందరావు !

అందువల్లే రోజూ పదిన్నరకుగాని దుప్పటి ముసుగు తీయని ముకుందరావు, ఆదివారం ఎనిమిదింటికే లేచి, గడ్డం గీసుకుని, స్నానం ముగించి ఎనిమిదిన్నరకల్లా రెడీ అయ్యాడు. ఉత్సాహంగా ఈలవేస్తూ గదికి తాళం వేయబోతూ "రావుగారు ..." అన్న పిలుపు విని వెనక్కితిరిగి చూశాడు ముకుందరావు.

నడుము మీద చేయి ఆన్చుకుని, ఇబ్బందిగా ఫీలవుతూ "రాత్రి హోటల్లో ఏం పెట్టాడో ఏమోగాని ... నాలుగ్గంటల నుంచి ఒకే కడుపు తిప్పడం ... లూస్ మోషన్స్ ..." అంటూ దగ్గరికి వచ్చాడు శంకరం.

"నేనూ అదే హోటల్లోనే తిన్నాను. మరి నాకేం కాలేదే ?" అన్నాడు ముకుందరావు.

"మీరు అదృష్టవంతులు ... దానికేం గాని ... రిక్షా ఒకటి తీసుకురండి రావుగారూ... డాక్టర్ దగ్గరికెళ్ళాలి" అంటూ నీరసంగా కింద కూర్చున్నాడు శంకరం.

"లే ... లే ... కింద కూర్చోవద్దు. లేచి లోపల మంచంమీద పడుకో ఇప్పుడే రిక్షా తీసుకొస్తాను" అని అక్కణ్ణించి బయలుదేరాడు ముకుందరావు.

అక్కడెక్కడా రిక్షా కనిపించలేదు. మెయిన్‌రోడ్డుకు పోతేతప్ప లాభం లేదనుకుని – ఇవాళ కూడా తెలుగు సినిమా చూసే యోగం లేదనుకుంటూ వేగంగా నడిచాడు ముకుందరావు. రిక్షాస్టాండ్‌లో ఒకేఒక రిక్షావుంది.

కాళ్లు పైకెత్తి తలకిందులుగా కూర్చుని 'దినత్తంది' చదువుకుంటున్నాడు రిక్షావాడు.

"భారతినగర్‌కు వస్తావా ?" అని అడిగాడు ముకుందరావు వాణ్ణి సమీపిస్తూ.

"ఎత్తనా వదుతెరు ?" ఎదురు ప్రశ్న వేశాడు రిక్షావాడు.

"పదోవీధి" చెప్పాడు ముకుందరావు.

"పత్తురూబా ఆగుమ్" అన్నాడు రిక్షావాడు సీరియస్‌గా.

"అక్కణ్ణించి మెయిన్‌రోడ్డు మీదవున్న భవానీ క్లినిక్‌కు రావాలి," అన్నాడు ముకుందరావు.

"అప్పొ టొంటీ రుపీస్" అన్నాడు వాడు మరింత గంభీరంగా.

"రెండు ఫర్లాంగుల దూరానికి ఇరవై రూపాయలా ?" అన్నాడు ముకుందరావు ఆశ్చర్యంగా.

"నా వరమాట్టేన్... వేరె ఆళై పారుప్పొ" అనేసి బీడీ ముట్టించి పేపర్‌లో మునిగిపోయాడు వాడు.

అప్పుడే పక్కన మరోక రిక్షా వచ్చి ఆగింది.

"భారతినగర్ వరకు వస్తావా ?" అన్నాడు ముకుందరావు రిక్షావాడితో.

"కూర్చోండి పోదాం" అన్నట్టు చేయి ఊపాడు పాతికేళ్ళు దాటిన ఆ రిక్షావాడు.

రిక్షాలో ఎక్కికూర్చుంటూ "మా ఫ్రెండ్‌కి



# సినీతారలు

మీకు నచ్చే నలుగురి తారల
సెక్సీ ఫొటోసెట్ 10 రూ.
మీరు మెచ్చే ఒక నటి,నటుడి
ఫొటో సెట్ 5 రూ.
నటీనటుల అడ్రసులగల డైరీ 2 రూ.
కావలసినవారు M.O. చేయుండి.

**వై. కె. మూర్తి.**
వాసగవారివీధి విజయవాడ.2.





సంతానము, గర్భాశయ వ్యాధులు, మొలలు, చర్మ వ్యాధులకు అనుభవచికిత్స. పోస్టుద్వారా చికిత్స కలదు.

**సరోజ నర్సింగ్ హోమ్,**
డాక్టర్ యస్. సరోజిని,
**H.O.** కొత్తపేట చౌకు, విజయవాడ–1.
బ్రాంచి : శీలంవారివీధి,జిన్నాటవర్,గుంటూరు.



**మీకు బేబి/బాబు కావాలా**



ఆపరేషన్. ఇతర వైద్య చికిత్సలతో నిరాశ చెందిన సోదరీమణులు అనేకులు మా సలహాలచే సంతానవతులయి ఇచ్చిన యోగ్యతా పత్రములు గలవు. స్త్రీ పురుష సంధ్యాదోష నివారణా నిపుణులు. * ఉచిత వివరములకు :

**శ్రీ నాగార్జున మూలిక కుటీరం,**
రామాలయం వీధి, తెనాలి–2. | క్రవల్లైను, కేదారేశ్వరపేట, విజయవాడ–3.



ది
న
ఆంధ్రపత్రికలో
త్రి
క

★ మవ వివిహాలు
★ దివవారఫలాలు
★ ఇదివారీ దృక్పథం

★ డాక్టరు కబుర్లు
★ వల్లెపీమ
★ యుద్ధకాండ

★ కలైడోస్కోపు కార్టూన్
★ శ్రీకృష్ణభాగవతం
★ వింతయథార్థం

★ ఇంకా — వ్యాసాలు,

గేయాలు, కార్టూన్లు ....

ఎప్పటికప్పుడు ఆంధ్రపత్రికలో

సరికొత్త ఆకర్షణలు

ప్రవేశపెడుతూనే ఉంటాము !

**వెంటనే ఆంధ్రపత్రిక**

**చందాదారుగా చేరండి !**

* * *


# నేలపై నెలరాజు

ఒంట్లో బాగాలేదు. భారతినగర్‌లో వున్న మా ఇంటికివెళ్లి, అతణ్ణి ఈ భవానీ క్లినిక్కి తీసుకు రావాలి. ఒకేమాట... పదిరూపాయలిస్తాను. మళ్లీ గొడవ చేయకూడదేం ? తెలిసిందా ?'' అన్నాడు ముకుందరావు.

సరే అన్నట్టు తలూపాడు రిక్షావాడు.

ఇంటికి వెళ్లి శంకరాన్ని తీసుకుని క్లినిక్ చేరేసరికి గంట తొమ్మిదిన్నర అయింది. సినిమా ఆశకు పూర్తిగా తిలోదకాలిచ్చేశాడు మనసులో ముకుందరావు.

శంకరాన్ని పరిశీలించిన డాక్టర్, అతణ్ణి వెంటనే పెద్దాసుపత్రికి తీసుకుపొమ్మన్నాడు. శంకరానికి కలరా సోకి వుండవచ్చనీ, జాప్యం చేస్తే ప్రాణాపాయం కలగవచ్చనీ వేరే హెచ్చరించాడు డాక్టర్.

ముకుందరావుకు కాలూ చెయ్యీ ఆడలేదు. అక్కణ్ణించి పెద్దాసుపత్రికి ఆటోలో వెళ్లాలంటే పాతికరూపాయలైనా అవుతాయి. జేబులో పదిహేను రూపాయిలే వున్నాయి. దేవుడిపై భారంవేసి ఎలక్ట్రిక్ ట్రెయిన్‌లో వెళ్లడంతప్ప వేరే మార్గం కనిపించలేదతనికి.

''రైల్వేస్టేషన్‌కి పోనియ్,'' అని శంకరాన్ని మళ్లీ రిక్షాలోకి ఎక్కించి, పక్కన కూర్చున్నాడు ముకుందరావు. శంకరం అతని తొడమీద తల వాల్చి పడుకున్నాడు.

ఐదు నిమిషాల్లో రిక్షా రైల్వేస్టేషన్ చేరింది. శంకరాన్ని కిందికి దించడంలో రిక్షా వాడు ముకుందరావుకు సాయపడ్డాడు.

రిక్షావాడి చేతిలో పది రూపాయలుపెట్టి, శంకరాన్ని పట్టుకుని మెల్లగా స్టేషన్ వేపు నడిపించాడు ముకుందరావు.

''సార్......'' అన్నాడు రిక్షావాడు.

వెనక్కు తిరిగి చూసిన ముకుందరావుకు ఒళ్ళు మండుకొచ్చింది.

''మొదటే చెప్పానుగదయ్యా గొడవ చేయొద్దని... ఎంత చెప్పి ఏం లాభం ? నీ బుద్ధి పోనిచ్చుకున్నావు కాదు'' అంటూ జేబు లోంచి చిల్లర తీశాడు ముకుందరావు.

''అందుక్కాదు బాబూ... పేషంట్ సీరియస్ అన్నారుకదా డాక్టరు. రైలు కెళ్తే ఆలస్యమయుద్ది... తొరగా టాక్సీలో ఎల్లండి బాబూ... తమదగ్గిర డబ్బులున్నవో... లేవో... తీసుకోండి బాబూ... తర్వాత ఇద్దురుగాని...'' అంటూ తన చొక్కా జేబులోంచి పదిహేను రూపాయలు తీసి ఇవ్వబోయాడు రిక్షావాడు.

ఇన్నాళ్లూ, సినిమా కథల్లో మాత్రమే మానవతా మూర్తులు కనిపిస్తారనుకొనే ముకుందరావుకు– నిజంగానే అలాంటి వ్యక్తి తన కళ్లముందర కనిపించేసరికి కొంతసేపు నోట మాట రాలేదు. ★